Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్ బుధవారం 24.01.2024




SPECIAL EDITION

# పార్టీ మారే ఉద్దేశమే లేదు..

## సీఎం రేవంత్‌తో భేటీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వివరణ..

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ, పార్టీ మారుతారన్న ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించారు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. తాము ఎవరితోనూ చర్చలు జరపడంలేదని, ప్రొటోకాల్, ఎస్కార్ట్ ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశామన్నారు.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ, పార్టీ మారుతారన్న ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించారు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. తాము ఎవరితోనూ చర్చలు జరపడంలేదని, ప్రొటోకాల్, ఎస్కార్ట్ ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశామన్నారు. దాంతోపాటు ఉమ్మడి మెదక్‌జిల్లా సమస్యలపై చర్చించామని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామన్నారు. తమకు పార్టీ మారే ఉద్దేశం తమకు లేదని, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఫైరయ్యారు సునీతా లక్ష్మారెడ్డి. మా నియోజకవర్గ సమస్యలపై చర్చించేందుకే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి. కాంగ్రెస్‌లో చేరుతున్నామనే ప్రచారాన్ని ఖండించారు. గతంలో మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమస్యలపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలిశానన్నారు. అదే విధంగా దుబ్బాక సమస్యలపై సీఎం, మంత్రులను కూడా కలిశామన్నారు. ఇందులో తప్పేముందని ప్రశ్నించారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డిని కలిసి ప్రొటోకాల్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేశారు. ఎలాంటి పదవులు లేని నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, రాజ్యాంగం కల్పించిన ప్రొటోకాల్ హక్కును ఉల్లంఘిస్తే రాజకీయ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారిక కార్యక్రమాలకు పోలీస్ ఎస్కార్ట్ తొలగిస్తున్నారని, వెంటనే ఈ అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. మొత్తానికి సీఎం రేవంత్‌ను కలవడంతో నలుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారనే వార్తలు దుమారం రేపడంతో వివరణ ఇచ్చారు.





# రాహుల్ గాంధీ Z+ భద్రతకు అర్హుడు

## అమిత్ షాకు ఖర్గే లేఖ..

## రాహుల్ గాంధీకి భద్రత కల్పించాలని వినతి..





ALL INDIA CONGRESS COMMITTEE
24, Akbar Road, New Delhi - 110 011
(Phone : 011-23019080, 23019056)

Mallikarjun Kharge
President &
Leader of Opposition (Rajya Sabha)

- 2 -

5. The very next evening, on the 22nd of January,2024 in Nagaon district, BJP workers blocked Shri Rahul Gandhi's convoy, coming extremely close to him, and creating an extremely unsafe situation.

In all of the troubling events mentioned above, the Assam Police has systematically stood by and / or allowed BJP workers to come closer and closer to the convoy of Shri. Rahul Gandhi, breaching his security cordon, and endangering his physical security and that of his team.

Despite all of the instances lis.ed above, and the presence of ample evidence available in the public domain, none of the miscreants have been arrested and in many instances investigation has not been initiated. As the risk increases, and as the Yatra proceeds as planned, we request your intervention to ensure that the Chief Minister of Assam and the Director General of Police, Assam ensure that no such untoward incident takes place which may lead to grave personal injury to Shri. Rahul Gandhi or any members of the Bharat Jodo Nyay Yatra.

With Regards,

Sincerely Yours,
(Mallikarjun Kharge) 23/1/24

Shri Amit Shah ji,
Hon'ble Union Minister for Home Affairs,
Government of India,
North Block,
New Delhi-110 001./


**తెలంగాణవీణ, జాతీయం :** రాహుల్ గాంధీతో పాటు భారత్ జోడో న్యాయ యాత్రకు భద్రత కల్పించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. గౌహతి నగర సరిహద్దులో అస్సాం పోలీసు సిబ్బందితో రాహుల్ సహా కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణ పడిన తర్వాత ఈ లేఖ రాశారు. అయితే, నిన్న (మంగళవారం) భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి గౌహతిలోకి ప్రవేశించినప్పుడు కాంగ్రెస్– బీజేపీ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.అసోం పోలీసులు తగిన భద్రత కల్పించడంలో విఫలం అయ్యారని హోం మంత్రికి రాసిన లేఖలో ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ Z+ భద్రతకు అర్హుడని తెలిపారు. ఇది కాకుండా, కాంగ్రెస్ పోస్టర్లను చింపివేయడంతో పాటు జనవరి 21న బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పర్యటనను అడ్డుకోవడంతో పాటు రాష్ట్ర పార్టీ చీఫ్ భూపెన్ బోరాపై దాడిని గురించి ప్రస్తావించారు. పోలీసుల పర్యవేక్షణలోనే ఈ పని జరిగిందని ఖర్గే ఆరోపించారు. రాహుల్ గాంధీ కాన్వాయ్ దగ్గరికి వచ్చేందుకు పోలీసులు బీజేపీ కార్యకర్తలకు పర్మిషన్ ఇచ్చారు అని మల్లికార్జున మండిపడ్డారు.

## 10 రోజులు అయోధ్యకు వీఐపీలు రావొద్దని విజ్ఞప్తి..

**తెలంగాణవీణ, జాతీయం :** రాంలాలా దర్శనం కోసం అయోధ్యకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. లక్షలాది మంది శ్రీరాముడిని దర్శించుకునేందుకు వస్తున్నారు. జనాలను అదుపు చేయడం భద్రతా బలగాలకు సవాలుగా మారింది. తొలిరోజైన మంగళవారం రద్దీ ఎక్కువగా ఉండటంతో దర్శనాన్ని కొంతసేపు నిలిపివేసింది. ఇక, ఇవాళ (బుధవారం) కూడా ఇదే పరిస్థితి నెలకొంది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా క్షణక్షణం అప్‌డేట్‌లు తీసుకుంటున్నారు. ఆయన ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్ ఏడీజీ ప్రశాంత్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోంశాఖ) సంజయ్ ప్రసాద్ స్వయంగా రామమందిరంలో ఏర్పాట్లను చూస్తున్నారు. రానున్న 10 రోజుల పాటు వీఐపీలు అయోధ్యకు రావొద్దని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.



# ఏపీ సర్కారుపై మరోసారి షర్మిల ఫైర్!



**తెలంగాణవీణ, ఏపీ బ్యూరో :** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల కోసం దరఖాస్తుల స్వీకరణను ఏపీ కాంగ్రెస్ ప్రారంభించింది. దరఖాస్తుల స్వీకరణను ఏపీ కాంగ్రెస్ ఇంఛార్జి మాణిక్కం ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి నిప్పులు చెరిగారు. బీజేపీతో టీడీపీ, వైసీపీలు రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. బీజేపీతో చంద్రబాబు తెర ముందు పొత్తులు పెట్టుకుంటే... వైసీపీ తెరవెనుక ఒప్పందాలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. జగనన్న ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం మాట్లాడారా అంటూ ప్రశ్నించారు. వైజాగ్ ఉక్కును సర్వనాశనం చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు చూస్తూ ఊరుకుందని ప్రశ్నలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దక్కాల్సిన గంగవరం పోర్టును 600కోట్లకు ఆదానీకి జగన్మోహన్ రెడ్డి అమ్మేశారని ఆమె ఆరోపణలు చేశారు. కుమ్మక్కు కోసం, స్వలాభం కోసం ప్రజల ప్రయోజనాలను రాష్ట్రంను తాకట్టు పెట్టేశారని విమర్శలు గుప్పించారు.

## కుప్పకూలిన విమానం ఆరుగురు మృతి



**తెలంగాణవీణ, అంతర్జాతీయం :** కెనడాలోని రిమోట్ నార్త్ వెస్ట్ టెరిటరీస్ సమీపంలో ఒక చిన్న విమానం కూలిపోయింది. కెనడాలో విమానం కూలిన ఘటనలో ఆరుగురు మృతిచెందారు. చిన్నపాటి కమ్యూటర్ ప్లేన్‌లో గని కార్మికులను తరలిస్తున్న సమయంలో ఆ విమానం కూలింది. ఈ ఘటన వాయవ్య కెనడా పర్వత ప్రాంతాల్లో చోటుచేసుకున్నది. ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలతో ఉన్నట్లు తెలుస్తోంది. అతని పరిస్థితి గురించి వివరాలను మీడియాకు వెల్లడించలేదు. ఫోర్ట్ స్మిత్ నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఆ విమానం నుంచి సంబంధాలు తెగిపోయినట్లు ఒంటారియోలోని రెస్క్యూ సెంటర్ తెలిపింది. నార్త్‌వెస్టర్న్ ఎయిర్ కంపెనీకి చెందిన ట్విన్ టర్బో విమానం ప్రమాదానికి గురైంది. రన్‌వే నుంచి కిలోమీటర్ వెళ్లిన తర్వాత ఆ విమానం కూలినట్లు తెలుస్తోంది. దీంతో ఫోర్ట్ స్మిత్ నుంచి బయలుదేరాల్సిన విమానాలను రద్దు చేశారు. ప్రమాద ఘటనపై కెనడా ట్రాన్స్‌పోర్టు విభాగం దర్యాప్తు ప్రారంభించింది. ఇటీవల వరుస విమాన ప్రమాదాలు తీవ్ర భయాందోళన కలిగిస్తున్నాయి. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే సాంకేతిక లోపాల కారణంగా కొన్ని, మాన తప్పిదాలు, వాతావరణంలో హఠాత్తుగా ఏర్పడే మార్పులు., ల్యాండిగ్ చేసే సమయంలో.. కొన్నిసార్లు పక్షులు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయని విమాన శాఖ అధికారులు చెబుతున్నారు. చాలా వరకు సాంకేతిక లోపాలను గమనించి పైలట్లు వెంటనే ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొన్నిసార్లు దురదృష్టవశాత్తు గాల్లోనే ప్రాణాలు వదిలిన విషాద ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆఫ్ఘనిస్థాన్ లో మొన్న మొరాకో రిజిస్టర్డ్ చిన్న విమానం ఈశాన్య పర్వత ప్రాంతంలో కుప్పకూలిపోయింది. ఐజ్వాల్ శివార్లలో మంగళవారం లెంగ్‌పుయి విమానాశ్రయంలో ఒక మయన్మార్ సైనిక విమానం కూలిపోయింది.. ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై డీసీజీఏ దర్యాప్తు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

## చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై కేసు నమోదు..





**తెలంగాణవీణ, హైదరాబాద్ :** చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డిపై పోలీస్ కేసు నమోదు అయింది. మాజీ ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డిపై దుర్భాషలాడిన ఘటనలో ఎంపీ రంజిత్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి తనకు ఫోన్ చేసి తిట్టారని.. బెదిరింపులకు పాల్పడినట్లు మాజీ ఎంపీ ఆరోపించారు. ఈనెల 20న బంజారా హిల్స్ పోలీసులకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కంప్లైంట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు కోర్టు అనుమతితో ఐపీసీ సెక్షన్ 504 కింద కేసు ఫైల్ చేశారు. ఇక, 2014లో జరిగిన లోక్ సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటి చేసి విజయం సాధించారు. ఇక, 2018 టీఆర్ఎస్ పార్టీతో విభేదాల కారణంగా పార్టీకి రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక, 2019లో ఎంపీ అభ్యర్థిగా చేవెళ్ల నుంచి పోటీ చేయగా రంజిత్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఇక, మూడేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి .. 2021లో హస్తం పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన కమలం పార్టీలో కొనసాగుతున్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లుల నిధులు రిలీజ్ చేయాలి - బండి సంజయ్

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదలకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని లేఖలో కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు కావస్తున్నా సర్పంచుల పెండింగ్ బిల్లులపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచుల పెండింగ్ బిల్లులను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన మీరు ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం శోచనీయం అని బీజేపీ ఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సర్పంచుల సంఘం ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిమళ్లించింది అని ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు.



## మింటు కాంపౌండ్ లోని ప్రభుత్వం ప్రింటింగ్ ప్రెస్ లో అగ్నిప్రమాదం..

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు తీవ్ర కలవరపెడుతున్నాయి. తాజాగా ఇవాళ మింట్ కాంపౌండ్ ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముద్రణా యంత్రాలు, పలు పుస్తకాలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. మంటలు అదుపులోకి తీసుకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది పేర్కొనింది. ఈ అగ్ని ప్రమాదానికి సంబంధించి పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

